మీరు కోరుకుంటే నేను మీకు ఇస్తాను, కానీ ఇందులో ధనవంతునికి ఎలాంటి వాటా లేదు, అలాగే సంపాదించగల శక్తిమంతునికి కూడా (వాటా) లేదు

ఉబైదుల్లాహ్ బిన్ అదీ బిన్ అల్-ఖియార్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: ఇద్దరు వ్యక్తులు నాకు ఇలా తెలిపారు: మేము హజ్జతుల్ విదా సందర్భంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళాము. అప్పుడు ఆయన సదకా (దానధర్మాలు) పంచిపెడుతున్నారు.
మేము కూడా దాని నుండి కొంత ఇవ్వమని ఆయనను అడిగాము. అప్పుడు ఆయన మమ్మల్ని పైనుంచి క్రింది వరకు చూశారు. మేము దృఢంగా ఉన్నట్లు గమనించి, ఇలా అన్నారు: «మీరు కోరుకుంటే నేను మీకు ఇస్తాను, కానీ ఇందులో ధనవంతునికి ఎలాంటి వాటా లేదు, అలాగే సంపాదించగల శక్తిమంతునికి కూడా (వాటా) లేదు». [ప్రామాణికమైన హదీథు] [అబూ దావూద్ మరియు అన్నసాయీ నమోదు చేసినారు:]

హజ్జతుల్ విదా సందర్భంలో, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సదఖా పంచుతుండగా ఇద్దరు వ్యక్తులు ఆయన వద్దకు వచ్చి, దాని నుండి తమకు కూడా ఇవ్వమని అడిగారు. అప్పుడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, వారికి సదఖా తీసుకోవడం ధర్మసమ్మతమా కాదా అని వారి పరిస్థితిని తెలుసుకోవడానికి, వారిద్దరి వైపు పదేపదే చూసారు. ◌ాయన సల్లల్లాహు అలైహి వసల్లం వారిద్దరినీ బలవంతులుగా చూసి, ఇలా అన్నారు: మీరు కోరుకుంటే నేను మీకు సదాఖా నుండి ఇస్తాను, కానీ ఇందులో తనకు సరిపడా ధనం ఉన్నవారికి మరియు అతని వద్ద సంపన్నుడిగా పరిగణించబడేంత ధనం లేకపోయినప్పటికీ కష్టపడి సంపాదించగల శక్తి ఉన్నవారికి ఎలాంటి వాటా లేదు.

https://sunnah.global/hadeeth/te/show/65620